**పత్రికాప్రకటన** **కాకినాడ, 4.12.2018.**

జిల్లా పరిషత్ కూడలిలో 40 లక్షల నిధులతో నూతనంగా చేపట్టిన జడ్‌పి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా భూమిపూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ షాపింగ్ కాంప్లెక్స్ ద్వారా జిల్లా పరిషత్‌కు అదాయవనరులు పెరగగలవని ఆయన కాంక్షించారు. నిర్మాణ స్థలంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, స్థంబాలను సురక్షితంగా పక్కకు తరలించాలని సూచించారు. అలాగే నిర్మాణంలో ఉన్న జడ్‌పి ముఖద్వారాలను ఆయన తిలకించి, అదే శైలిలో కలెక్టరేట్ ముఖద్వారాలను కూడా కళాత్మకంగా ఆధునీకరిస్తామన్నారు. జడ్‌పి చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ ప్రతిపాదిత షాపింగ్ కాంప్లెక్‌ను రెండు అంతస్తులలో నిర్మించనున్నామని, నగరానికి వన్నె తెచ్చే విధంగా నిర్మాణం చేపడతామని జిల్లా కలెక్టరుకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాజమండ్రి మున్సిపల్ కమీషనర్ సుమీత్‌కుమార్ గాంధీ, జడ్‌పి సిఈఓ విద్యాసాగర్, జడ్‌పిటిసిలు, జడ్‌పి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.